క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



బాధితులకు చెక్కులను అందజేస్తున్న విజయరాజు

కామవరపుకోట: ఇటీవల అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న మండలానికి చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు శనివారం అందజేశారు. కామవరపుకోట బీసీ కాలనీకి చెందిన ముత్తంశెట్టి జయశ్రీకి రూ.30 వేలు, రావికంపాడుకు చెందిన సొంటు కుసుమకు రూ.28 వేలు, వీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన దాసి వివేక్‌కు రూ.70 వేల చెక్కులను వారికి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్‌బాబు, సర్పంచ్ కర్రిపోతు అనూష భాగ్యరాజ్, ఉప సర్పంచ్‌లు మేడూరి రంగబాబు, కేసరి శ్రీహరి రెడ్డి, ఎంపీటీసీ బొల్లు వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే పేదలకు సంక్షేమ లబ్ధి



సిద్ధం కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ కడిమి రమేష్

కామవరపుకోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. ఆడమిల్లి గ్రామంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. బూత్ లెవెల్ సభ్యులకు, కార్యకర్తలకు సిద్ధం కిట్లను అందజేశారు. జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలో తీసుకురావాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, ఎంపీటీసీ సాయిబాబా, మేడూరి రంగబాబు, వేముల సాయి పాల్గొన్నారు.

అమరజీవికి నివాళి



పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

టి.నరసాపురం: పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి ఒక్క ఆంధ్రుడు చిరకాలం గుర్తుంచుకోవాలని ఆర్యవైశ్య నాయకులు పేర్కొన్నారు. టి.నరసాపురంలో శనివారం పొట్టిశ్రీరాములు జయంతి నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



ఇళ్ల పట్టాలు అందుకున్న మహిళలు

కామవరపుకోట: మండలంలోని అంకాలంపాడు గ్రామ పంచాయతీ జలపవారిగూడెం గ్రామంలో శ్రీమద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కేసరి సరిత విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులైన మహిళలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించి, బూత్ లెవెల్ సభ్యులకు సిద్ధం కిట్లను అందజేశారు. వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొక్కా స్వర్ణ, ఉప సర్పంచ్ కేసరి శ్రీహరి రెడ్డి, ఎంపీటీసీ గోరీక క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఇమ్మానియేలు



ముళ్ళగిరి ఇమ్మానియేలు

చింతలపూడి: వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ముళ్ళగిరి ఇమ్మానియేలును నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటానని ఇమ్మానియేలు ఈ సందర్భంగా తెలిపారు.

క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్‌గా పండు జగదీష్



పండు జగదీష్

కామవరపుకోట: రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్‌గా కొండగూడెం గ్రామానికి చెందిన పండు జగదీష్ చంద్ర ప్రతాప్‌బాబు మరోసారి నియమితులయ్యారు. ఆయన పదవీకాలం ముగియడంతో మళ్లీ రెండేళ్లపాటు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. దీంతో జగదీష్ సీఎం వైఎస్ జగన్‌కు, ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు, ఎమ్మెల్యే ఎలీజాకు కృతజ్ఞతలు తెలిపారు.

పుంత రోడ్లకు మహర్దశ

కొయ్యలగూడెం: రైతన్నలకు జీవన రహదారులుగా బాసిల్లే పుంత రోడ్ల (గ్రావెల్ రోడ్లు) నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు రూ.40 లక్షల జిల్లా పరిషత్ నిధుల ద్వారా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పుంత రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి తెలిపారు. దాదాపు మూడు నుంచి నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన పుంత రోడ్లు అధ్వాన స్థితికి చేరుకోవడంతో ఆరుగాలం శ్రమించి, పండించిన పంటను సకాలంలో గమ్యస్థానాలకు చేరవేయలేక రైతులు అనేక ఇబ్బందులు పడేవారు. ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో ప్రధానంగా వరి, మొక్కజొన్న పంటలు మినహా మిగిలిన వాణిజ్య పంటలు చెరకు, వర్జీనియా పొగాకు, పామాయిల్ ఉత్పత్తిని సకాలంలో రైతులు తీసుకువెళ్లగలిగితేనే వారికి ఉపయోగంగా ఉంటుంది. అయితే దశాబ్దాల నుంచి రోడ్లు అధ్వానంగా ఉండడంతో ఒక పంటనే వేసి రెండో పంటను వదులుకున్న సందర్భాలు ఉన్నాయని రైతులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో వర్షాల వల్ల అదే విధంగా తుపాన్ల వలన పండిన పంటను రక్షితస్థానాలకు చేరవేయలేక పోయేవారమని రైతులు ఆవేదన చెందారు. దాంతో తీవ్ర నష్టాలకు గురయ్యేవారమన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం పుంత రోడ్ల అభివృద్ధిపై దృష్టిపెట్టింది. దీనిలో భాగంగా కొయ్యలగూడెం మండల వ్యాప్తంగా గంగవరం గ్రామంలో రూ.15 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసుకుంది. అదేవిధంగా యర్రంపేట, గవరవరంలలో రూ.5 లక్షల చొప్పున రూ.10 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం కొనసాగుతోంది. సీతంపేటలో రూ.10 లక్షలతో రోడ్ నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. గంగవరం గ్రామంలో మరో రూ.3 లక్షల మండల పరిషత్ నిధుల ద్వారా పుంత రోడ్డు అభివృద్ధికి నోచుకుంది. రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వారి అవసరాలకే కాకుండా పరిసర గ్రామాలను, ప్రాంతాలను దగ్గరగా చేరుకునేందుకు నూతన గ్రావెల్ రోడ్లు ఉపయోగ పడుతుండడంతో ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కొయ్యలగూడెం మండలం సీతంపేటలో నిర్మిస్తున్న పుంత రోడ్డు



యర్రంపేటలో అభివృద్ధి చేసిన పుంత రోడ్డు ఇలా..



గంగవరంలో పుంత రోడ్డును అభివృద్ధి చేస్తున్న దృశ్యం

40 ఏళ్ల తరువాత రోడ్డు వేశారు



నేను పుట్టిన తర్వాత సీతంపేట గ్రామంలో పుంత రోడ్లు వేయడం చూడలేదు. దాదాపు 40 సంవత్సరాల తరువాత గ్రావెల్ రోడ్డు నిర్మాణం మా గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలను చేరుకోవడానికి వరంగా మారింది.

– తోట జయబాబు, బయ్యనగూడెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు

రైతులకు మేలు జరుగుతుంది



రైతులు పంటను పండించడమే కాకుండా అధ్వానంగా ఉన్న గ్రావెల్ రోడ్లను దాటించి విక్రయించుకోవడానికి కూడా ఇబ్బందులు పడేవాళ్లం. అందుకే ఒక పంటను మాత్రమే పండించి వదులుకునేవాళ్లం. ఇప్పుడు గ్రావెల్ రోడ్ల అభివృద్ధి పుణ్యమా అని ఖరీఫ్, రబి సీజన్లో కూడా పంటలు సాగు చేయగలుగుతాం.

– తేలే శ్రీనివాస్, మంగపతిదేవిపేట గ్రామ మాజీ సర్పంచ్

పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని డాంగేనగర్ పీహెచ్‌సీలో పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సల్మాన్, ఐసీడీఎస్ సీడీపీవో పి.బ్యూలా పాల్గొని గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. రక్తహీనత సమస్యలు లేకుండా, ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవసరమైన చర్యలను వివరించే కార్యక్రమమే పోషణ్ పక్వాడా అని వారు పేర్కొన్నారు. పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలను గర్భిణులు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు.. నలుగురికి గాయాలు

జంగారెడ్డిగూడెం: పట్టణంలో ఓ కారు ద్విచక్ర వాహనాన్ని, ఆటోను ఢీకొట్టిన ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం పట్టణ ప్రధాన సెంటర్‌వైపు వేగంగా వస్తున్న కారు తొలుత ద్విచక్రవాహనాన్ని ఢీకొని అనంతరం డాంగేనగర్ వైపు వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనదారుడు స్వల్పగాయాలతో బయటపడగా, ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ట్రాన్స్‌జెండర్స్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటన జరిగిన వెంటనే కారును వదిలి డ్రైవర్ పరారీ అయ్యాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

‘చింతలపూడి’ని జగన్‌కు కానుకగా ఇవ్వాలి

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు

చింతలపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇచ్చారని చింతలపూడి నియోజకవర్గాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌కు కానుకగా ఇద్దామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కె విజయరాజు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోందని వివరించారు. తాను నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయరాజును ప్రకటించడంతో పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జానకిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలంతా ఈరోజు నుంచి కష్టపడి పనిచేసి విజయరాజును గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, వైస్ ఎంపీపీ ఎస్ వరలక్ష్మి, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, తుమ్మూరి వెంకట్రామిరెడ్డి, యడ్ల మోహన్‌రావు, కె శివరామకృష్ణ, పార్టీ నాయకులు జి.రాజేష్‌నాయుడు, సింగిరెడ్డి భరత్‌రెడ్డి, ఎం.దిలీప్, బి చెంచమరాజు, వెంపా కృష్ణ, రామరాజునాయక్, గోపి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న విజయరాజు

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామస్థాయిలో ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూరేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని నిమ్మలగూడెంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ రేషన్ కార్డు మొదలుకుని పలు రకాల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా సచివాలయ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. గతంలో ఏ పని కావాలన్నా ప్రజలు సుదూరాన ఉన్న మండల కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రజల ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు సీఎం జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని చెప్పారు. నేడు ఈ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్ననే గెలిపించుకోవాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని బాలరాజు పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని కోటరామచంద్రాపురంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, సర్పంచ్‌లు బన్నె బుచ్చిరాజు, మాల్చి వెంకన్నబాబు, ఉయికే బొజ్జి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాజీ, కోఆప్షన్ సభ్యులు షేక్ సయ్యద్ బాజీ, ఎంపీటీసీ గాలి దుర్గారావు, నాయకులు కొవ్వాసి నారాయణ, కె. విజయరామరాజు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం మండలం కేఆర్‌పురంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

జాతీయ లోక్‌అదాలత్‌లో 245 కేసుల పరిష్కారం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం న్యాయస్థానాల ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. మండల న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 245 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా జడ్జి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోదగిన కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. దీని వల్ల కక్షిదారులతో పాటు కోర్టులకు కూడా సమయం ఆదా అవుతుందన్నారు. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో మనోవర్తి కేసులు 6, గృహ హింస కేసులు 4, ఐపీసీ కేసులు 29, చెక్‌బౌన్స్ కేసులు 15, సివిల్ కేసులు 8, ఎక్సైజ్ కేసులు 59, బీఎస్ఎన్ఎల్ కేసులు 19, బెంచ్ కోర్టు కేసులు 105 పరిష్కారం అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మెంబర్ కె.రాజీవ్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

100 కేసులు పరిష్కారం

చింతలపూడి: చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 100 కేసులు పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. వాటిలో 64 క్రిమినల్ కేసులు, 6 సివిల్ కేసులు, 4 చెక్‌బౌన్స్ కేసులు, 10 మద్యం కేసులు, 2 మనోవర్తి కేసులు, 1 బ్యాంక్ కేసు, 13 టెలిఫోన్ బకాయి కేసులు పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో లోక్ అదాలత్ వల్ల కలిగే ఉపయోగాలను గురించి వివరించారు. రాజీ పడటం ద్వారా ఇరుపక్షాలు గెలిచినట్లేనని చెప్పారు. కార్యక్రమంలో ఏపీపీ వి సామయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, బెంచ్‌మెంబర్ పట్నాల శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ అలి, న్యాయవాదులు పాల్గొన్నారు.



చింతలపూడిలో జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులను విచారిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు

రూ.3.66 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జంగారెడ్డిగూడెం: అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో 2.26 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు, రూ. 1.40 కోట్లతో సుమారు 10 వార్డులకి సంబంధించి తాగునీటి వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాధరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంభం విజయరాజు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లల్లో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ముఖ్యంగా చింతలపూడి నియోజకవర్గంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న జంగారెడ్డిగూడెం పట్టణానికి ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో రూ.14 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించగా, ప్రస్తుతం రూ.3.66 కోట్లతో మరికొన్ని కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నట్లుగా సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలన్నారు. ప్రతిపక్షాల ప్రలోభాలను, మాయ మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజులకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి సోంబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీఆర్ చౌదరి, భావన రుషి, పార్టీ సీనియర్ నాయకులు మేడవరపు విద్యాసాగర్, ముప్పిడి శీను, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, గోకుల పారిజాతగిరి చైర్మన్ గూడపాటి రాధాకృష్ణ, సొసైటీ చైర్మన్ కంచర్ల రవి, కఠారి సీతారాంబాబు, కాసర బన్నీరెడ్డి, బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

బుట్టాయగూడెం: జీలుగుమిల్లిలో కొలువై భక్తుల పూజలందుకుంటున్న జగదాంబ అమ్మవారి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కక్కిరాల రాము ఆధ్వర్యంలో ఆలయకమిటీ వారు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బాలరాజు తలపై కలశం పెట్టుకుని అమ్మవారికి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్సా పోచమ్మ, పార్టీ నాయకులు బోదా శ్రీనివాసరెడ్డి, అల్లూరి రత్నాజీరావు, మోహన్ నాయక్, చిట్టిబొమ్మ శ్రీను, కక్కిరాల చక్రి, సూరిశెట్టి యేసు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మొడియం రామచంద్రం, కొప్పుల సత్యం, బొంతు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కలశంతో ఉత్సవాలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

ఏజెన్సీ గ్రామాల్లో రాజ్యలక్ష్మి పర్యటన

పోలవరం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనునిత్యం కష్టపడి పనిచేస్తున్నారని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. పోలవరం మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. ఆ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయానికి వెళ్లే మార్గానికి ఉపాధి హామీ పథకం పనులు రూ.43 లక్షల నిధులతో చేపట్టే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లేళ్లగూడెం పంచాయతీలోని కుంకాల, జిల్లేళ్ల గూడెం, మణుగోపుల, కోయనాగంపాలెం గ్రామాల్లో ఆమె పర్యటించి ప్రచారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై నమ్మకంతో పోలవరం నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడం తన బాధ్యతను పెంచిందన్నారు. ఇప్పటికే తన భర్త తెల్లం బాలరాజు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి ఏజెన్సీ గ్రామాల్లో ప్రజల ఆదారాభిమానాలు పొందారన్నారు. ఆయన చేసిన సేవలను కొనసాగిస్తూ, అదే ఆదరణ పొందేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజలకు తాను అందుబాటులో ఉండి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. పోలవరం ఎమ్మెల్యేగా తెల్లం రాజ్యలక్ష్మిని గెలిపించాలని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటం గంగాదేవి, ఎంపీటీసీ మిడియం సింగరాజు, కోటం బాబూరావు, కణితి లక్ష్మణరావు, కలుం బుల్లబ్బాయి, కొణతాల దాదులు, పులపర్తి ధర్మరాజు, దాసరి రాణి తదితరులు పాల్గొన్నారు.



కుంకాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మి

హర్షకుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి

పోలవరం రూరల్: పట్టిసీమ మహాశివరాత్రి పనుల సందర్భంగా పెంటపాటి హర్షకుమార్ విద్యుదాఘాతంతో మృతి చెందడం బాధాకరం అని మాల మహానాడు ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. ఈ సందర్భంగా హర్షకుమార్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. హర్షకుమార్ కుటుంబాన్ని వారం రోజుల్లోగా అధికారులు ఆదుకోకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామన్నారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా

జంగారెడ్డిగూడెం: పెంటపాటి హర్షకుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఇప్టూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఎన్నికల సిబ్బందికి అవగాహన

చింతలపూడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఎన్నికల సిబ్బందికి, టెక్నికల్ టీమ్స్‌కు ఐటీ అప్లికేషన్ యాప్స్ నిర్వహణపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె అద్దయ్య అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల్లో భాగంగా పనిచేయడానికి టీమ్ సభ్యులు సిద్ధంగా ఉండాలన్నారు.

రేపటి నుంచి 10వ తరగతి పరీక్షలు

టి.నరసాపురం: ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు మండలంలో 642 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఎంఈవో టి.రామ్మూర్తి తెలిపారు. టి.నరసాపురం జెడ్పీహైస్కూల్‌లో 256 మంది, బొర్రంపాలెంలో 235, అప్పలరాజుగూడెం ఏపీఆర్ఎస్ పరీక్షా కేంద్రంలో 92 మంది, మర్రిగూడెం జీటీడబ్ల్యూలో 59 మంది, జీలుగుమిల్లిలో 59 మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

కొయ్యలగూడెం: మండలం నుంచి 1,291 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని ఎంఈవో జె.సురేష్ బాబు పేర్కొన్నారు. పరింపూడిలో బాలికల హైస్కూల్లో 240 మంది, కొయ్యలగూడెం బాలుర హైస్కూల్‌లో 211, కన్నాపురంలో 312, బయ్యనగూడెం జడ్పీ హైస్కూల్‌లో 350, గవరవరం ఆగ్జిలియమ్ స్కూల్ 178 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

జంగారెడ్డిగూడెం: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఈవో బి.రాముడు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు ఏపీఓఎస్ఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 9 కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులకు, రెండు కేంద్రాల్లో ఏపీఓఎస్ఎస్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యులర్‌గా 2460 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, వీరిలో లక్కవరంలో 370 మంది, జంగారెడ్డిగూడెం బాలుర హైస్కూల్‌లో సెంటర్-1(ఒకేషనల్)లో 300, సెంటర్-2లో 240మంది, బాలికల హైస్కూల్‌లో 260 మంది, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల హైస్కూల్‌లో 300, శ్రీచైతన్య స్కూల్‌లో 300, విద్యావికాస్ స్కూల్‌లో 290, త్రివేణీ స్కూల్‌లో 200, భాష్యం స్కూల్‌లో 200 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈవో తెలిపారు. ఏపీఓఎస్ఎస్ పదో తరగతి పరీక్షలు 293 మంది రాస్తుండగా, వీరిలో శ్రీరామచంద్ర జూనియర్ కాలేజ్‌లో 147, త్రివేణీ స్కూల్‌లో 146 మంది హాజరుకానున్నారని చెప్పారు.

పోలవరం రూరల్: పదో తరగతి పరీక్షలకు మండలంలో 604 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఎంఈవో జె.సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 165 మంది, పోలవరంలో 262 మంది, కార్మెల్‌పురం సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 177 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు.

పారిజాతగిరిని దర్శించిన నేతలు

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామిని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాధరావు, నాయకులు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గూడపాటి రాధాకృష్ణ, ఇతర సభ్యులు, ఈవో మానికల రాంబాబు ప్రజాప్రతినిధులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం నేతలను స్వామివారి దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఆర్డీవో కె.అద్దయ్య, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి సోంబాబు, సీనియర్ నాయకులు విద్యాసాగర్, పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య తదితరులు స్వామిని దర్శించుకున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పోలవరం డివిజన్
9951602915 (పోలవరం)
9505508399 (చింతలపూడి)

Office mail : tpgadvt@gmail.com